

www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

ఆదివారం
ఆగస్టు -23-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 220

People's Voice వార్తపత్రిక

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 4











- అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన స్టూడియోను పరిశీలించిన ప్రముఖులు
- సిరి దినపత్రిక మాదిరిగానే టీవీ సైతం ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవాలి
- ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య నమ్మకమైన వారధిగా నిలవాలని వక్తల ఆకాంక్ష
- సిరి టీవీ సీఎండీ శివ శంకర్ నేతృత్వంలో ప్రముఖులకు సన్మానం

# సిరి టీవీ గ్రాండ్ లాంచ్!

## ముద్రణా రంగం నుంచి దృశ్య మాధ్యమంలోకి..

### సంగారెడ్డిలో అట్టహాసంగా సిరి టీవీ, మీడియా హౌస్ ప్రారంభం

**మీడియా రంగంలో మరో కీలక అడుగు**




ఇన్నాళ్లూ నిస్వార్థంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అవినీతిపరుల బరతం పట్టడమే లక్ష్యంగా అక్షర సమరం సాగించిన 'సిరి' దినపత్రిక.. ఇప్పుడు దృశ్య విప్లవంగా ప్రజల ముందుకు వచ్చింది. ముద్రణా రంగం నుంచి విజయవంతంగా టీవీ రంగంలోకి అడుగుపెడుతూ సంగారెడ్డి పట్టణ కేంద్రంలో 'సిరి టీవీ' మరియు మీడియా హౌస్‌ను శనివారం అత్యంత అట్టహాసంగా ప్రారంభించారు. ఈ వేడుకకు వివిధ రంగాల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతనంగా రూపుదిద్దుకున్న అత్యాధునిక స్టూడియోను పరిశీలించారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)















# సిరి టీవీ గ్రాండ్ లాంచ్!

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)

ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అతిథులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో 'సిరి' యాజమాన్యం ఎల్లప్పుడూ ముందే ఉండాలని ఆకాంక్షించారు. సమాజానికి ఉపయోగపడే నిజమైన, పారదర్శకమైన సమాచారాన్ని ప్రజలకు అందించాల్సిన బాధ్యత మీడియా సంస్థలపై ఉందన్నారు. సిరి దినపత్రిక ఏ విధంగానైతే ప్రజా సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి మార్గం చూపిందో, అదే రీతిలో 'సిరి టీవీ' సైతం నిష్పక్షపాత వార్తలతో ప్రజలకు అత్యంత వేగంగా చేరువ కావాలని ఆకాంక్షించారు.

## నిష్పక్షపాత జర్నలిజం..

సమాజంలో జరుగుతున్న వాస్తవాలను, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రతినిధులు, నిర్వాహకులు శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. పేరుతో పాటు స్వల్ప కాలంలోనే సొంతంగా అత్యాధునిక న్యూస్ ఛానల్ ఏర్పాటు చేసిన సిరి యాజమాన్యాన్ని పలువురు నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. 'సిరి' రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ, వాస్తవాలను ఎక్కడా రాజీ పడకుండా ప్రజలకు చేరవేస్తూ అగ్రగామిగా నిలవాలని కోరారు.

## సీఎండీ శివ శంకర్ నేతృత్వంలో సత్కారాలు...

సిరి టీవీ సీఎండీ శివ శంకర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను, ప్రముఖులను ఆప్యాయంగా పలకరించి ఘనంగా సన్మానించారు. అతిథులకు శాలువాలతో కప్పి, జ్ఞాపికలను అందించి ఘనంగా గౌరవించారు. సంస్థ అభివృద్ధికి, ప్రసారాల నాణ్యతకు తాము ఇచ్చే ప్రాధాన్యతను ఈ సందర్భంగా సీఎండీ వివరించారు.

## ప్రజల ఆదరణే లక్ష్యంగా ముందుకు

అక్షరంతో మొదలైన సిరి ప్రయాణం ఇప్పుడు దృశ్య మాధ్యమంగా ప్రతి ఒక్కరి ఇళ్లల్లోకి, డిజిటల్ స్క్రీన్‌లపైకి చేరబోతోంది. ప్రజా క్షేత్రంలో నిలబడి పోరాడే కథనాలతో, ఎప్పటికప్పుడు లైవ్ అప్‌డేట్స్‌తో దూసుకుపోవాలని, స్థానిక ప్రాంత సమస్యలను రాష్ట్రస్థాయిలో ఎలుగెత్తి చాటాలని నాయకులు సూచించారు. నూతన అధ్యాయాన్ని ప్రారంభించిన సిరి టీవీ యాజమాన్యానికి, పాత్రికేయ బృందానికి, సాంకేతిక వర్గానికి పలువురు హృదయపూర్వక అభినందనలు అందజేశారు.

























# సిరి టీవీ ప్రారంభోత్సవ దృశ్య మాలిక


































# సిరి టీవీ ప్రారంభోత్సవ దృశ్య మాలిక













